ఈనాడు
epaper.eenadu.net

# 1098 చైల్డ్‌లైన్‌పై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న న్యాయ కళాశాల విద్యార్థులు

చేవెళ్ల, న్యూస్‌టుడే: బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రభుత్వం చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబరు 1098 ఏర్పాటు చేసిందని ఇక్ఫాయ్ న్యాయ కళాశాల ఆచార్యుడు డా.రవి కుమార్ తెలిపారు. శంకర్‌పల్లి మండలంలోని పర్వేద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్‌లైన్ 1098పై శనివారం విద్యార్థులకు ఇక్ఫాయ్ న్యాయ కళాశాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 19 సంవత్సరాల్లోపు వారు ఎలాంటి సమస్యలు ఉన్నా 1098కు ఫోన్ చేసి సలహాలు పొందవచ్చని తెలిపారు. చిన్నారులపై హింస, దాడులకు సంబంధించి ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారన్నారు. చిన్న వయసులోనే వివాహం చేస్తున్నట్లు గుర్తిస్తే ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింగ్‌రావు, డా.కన్నన్, లీగల్ ఎయిడ్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

Date : 25/08/2024 EditionName :
TELANGANA( HYDERABAD ) PageNo : 04